# ఆహ్లాదకరంగా వాకింగ్ ట్రాక్


మానేరు డ్యాం కట్ట తీరంలో అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్

- సకల సదుపాయాలతో ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నగర ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యమే మహాభాగ్యంగా నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. రోడ్లు, ముగురుకాల్వల ఏర్పాటుతో పాటు సకల సౌకర్యాలు కల్పిస్తున్నది. ఇందులో భాగంగా నగరంలోని అన్ని మైదానాల్లోనూ పెద్ద ఎత్తున వాకింగ్ ట్రాక్స్ అభివృద్ధి చేసింది. ఆయా ప్రాంతాల్లో ఓపెన్ జిమ్స్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా మానేరు తీరంలో వాకర్స్ కోసం అనేక ట్రాక్‌లు ఏర్పాటు చేసింది.

కార్పొరేషన్, అక్టోబర్ 16: నగరంలోని ప్రజల కోసం నగరపాలక సంస్థ ప్రత్యేకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. మానేరు డ్యాం తీరంలో పెద్ద సంఖ్యలో వాకర్స్ వస్తుండడంతో ఆ ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలాల్లో చిన్న చిన్న వాకింగ్ ట్రాక్స్ అభివృద్ధి చేశారు. డ్యాం కట్టపై వాకర్స్ కోసం పూర్తిస్థాయిలో లైటింగ్ అందుబాటులోకి తీసుకువచ్చారు. డ్యాం కట్ట కింద లేక్ పోలీస్ నుంచి కిలోమీటర్ మేరకు వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేశారు.

**రెండు కిలోమీటర్ల మేర ట్రాక్**

నగరంలోని డ్యాం సమీపంలో రూ. కోటితో రెండు కిలోమీటర్ల మేరకు వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధిచేశారు. ఉదయం, సాయంత్రం, రాత్రి వాకింగ్ చేసుకోవడానికి వీలుగా అన్ని సదుపాయాలను కల్పించారు. దీని కోసం ప్రత్యేకంగా లైటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. పచ్చని చెట్ల మధ్య, స్వచ్ఛమైన గాలి ఉన్న ప్రదేశాల్లో ట్రాక్‌లు ఏర్పాటు చేయడంతో ప్రజలు వాకింగ్ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. చీకటిలోనూ ఎలాంటి ఇబ్బంది లేకుండా వాకింగ్ చేసేందుకు గాను లైటింగ్ సదుపాయాలు, సేద తీరేందుకు ప్రత్యేకంగా కుర్చీలను అందుబాటులోకి తీసుకొచ్చారు. మట్టితో పాటు అక్యూపెన్స్ పద్ధతిలో చిన్న చిన్న రాళ్లతో ట్రాక్‌ను తీర్చిదిద్దారు.

**ఎంతో అద్భుతంగా ఉంది**



ఈ వాకింగ్ ట్రాక్ ఎంతో అద్భుతంగా ఉంది. రెండు కిలోమీటర్ల మేరకు ఉండడంతో వాకింగ్ చేసేటప్పుడు ఈజీగా అనిపిస్తుంది. ఒకేచోట చుట్టూ తిరుగకుండా వెళ్లేందుకు వీలుగా ఉంది. సాయంత్రాలు ఎలాంటి ఇబ్బంది లేకుండా వాకింగ్ చేసుకోవచ్చు. పూర్తిస్థాయిలో లైటింగ్ అందుబాటులోకి రావడంతో చీకటిలో కూడా భయం లేకుండా నడుస్తున్నాం.

- సత్యనారాయణ

**పూర్తిస్థాయిలో అభివృద్ధి..**



వాకింగ్ ట్రాక్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. చిన్న చిన్న రాళ్లతో ట్రాక్‌ను ఏర్పాటు చేయడంతో రక్త ప్రసరణ సక్రమంగా జరిగేందుకు అవకాశం ఉంది. అన్ని ట్రాక్స్‌కు ఒక పద్ధతిగా, అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేశారు. గతంలో తెల్లవారుజామున వాకింగ్ చేయాలంటే ఇబ్బంది పడ్డాం. ఇప్పుడు లైటింగ్ ఏర్పాటుతో ఎలాంటి సమస్య లేకుండా పూర్తిస్థాయిలో వాడుకుంటున్నాం.

- మహేందర్

**ఎంతో సౌకర్యంగా ఉంది**



ఈ వాకింగ్ ట్రాక్ ఎంతో సౌకర్యంగా ఉంది. ఎలాంటి సమస్యలు లేకుండా రాత్రిళ్లు, తెల్లవారుజామున వాడుకోవడానికి వీలుగా ఉంది. వాకింగ్ చేసిన తర్వాత కొద్దిసేపు సేదతీరి శారీరక కసరత్తులు చేసుకునే విధంగా ఓపెన్ జిమ్ కూడా అందుబాటులో ఉంది. ఒక్కసారి నడిస్తే ఎంతో హాయిగా ఉంటుంది. కూర్చోవడానికి కూడా అన్ని సదుపాయాలు ఉన్నాయి.

-శ్రీనివాస్


మాట్లాడుతున్న బీఅర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు

# ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టే మేనిఫెస్టో

- బీఅర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు
- కమలం వికసించేది లేదు, చేతు లేచే పరిస్థితి లేదు

మానకొండూర్, అక్టోబర్ 16: బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా ఉన్నదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం మానకొండూర్‌లోని సుడా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీఅర్ మాట్లాడారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలు సంబురాల్లో మునిగితే ప్రతిపక్షాలు నైరాశ్యంలో పడిపోయాయని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో అభ్యర్థులను ముందుగానే ప్రకటించి బీ ఫామ్స్ అందజేసిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలిచిందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో బీజేపీ, కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కమలం వికసించడం, చేతు పైకి లేచే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ గ్యాస్ ధరలు అమాంతం పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత వాగ్దానాలు, 5 సూత్రాల పథకాలు అమలు చేస్తామని కర్నాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఓటుకు నోటు దొంగ రేవంత్‌రెడ్డి కర్నాటక నుంచి దొంగదారిలో రూ. లక్షల కోట్లు తెచ్చి తెలంగాణలో అధికారంలోకి రావాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో వంద సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పనిచేసే బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టి, ఎమ్మెల్యే అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీస్సులతో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ రామంచ గోపాల్‌రెడ్డి, నాయకులు రొడ్డ పృథ్వీరాజ్, గుర్రం కిరణ్‌గౌడ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పడాల శంకరయ్య, శాతరాజు యాదగిరి, పిట్టల మధు, ఉండింటి శ్యాంసన్, దండబోయిన శేఖర్, నెల్లి శంకర్, పిండి సందీప్, గంజి శ్రీనివాస్, బొల్లం అనిల్, వెంకటస్వామి, అవినాశ్ పాల్గొన్నారు.

# మానవీయకోణంలో బీఆర్ఎస్ మేనిఫెస్టో


బూరుగుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అట్టర్ ఫ్లాప్
- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, అక్టోబర్ 16 : సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టో మానవీయ కోణంలో ఉందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. బూరుగుపల్లిలో సోమవారం ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనను సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేను చేశారన్నారు. మొదటిసారి ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో కార్యకర్తలందరూ ఒక్కతాటిపై ఉండి పని చేసినట్లే ఈసారి కూడా పనిచేసి బీఆర్ఎస్ విజయానికి సహకరించాలని కోరారు. చొప్పదండి నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు లేవని, ఉన్నది కేసీఆర్ గ్రూప్ ఒక్కటేనని స్పష్టం చేశారు. మోతె కాలువ, ఓటీల నిర్మాణానికి రూ.250 కోట్లు మంజూరు చేయించినట్లు గుర్తుచేశారు. నారాయణపూర్ ప్రాజెక్టులో భాగంగా మంగపేట నిర్వాసితులకు పరిహారం ఇప్పించామని, నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నారాయణపూర్ కుడికాలువ పనులు 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 52 గ్రామ పంచాయతీ భవనాలు, 54 పల్లె దవాఖానల భవనాలకు నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ఒద్యారం నుంచి కొదరుపాక, కొదురుపాక నుంచి గంగాధర వరకు రూ.32 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం, గంగాధర మండల కేంద్రానికి వెళ్లే దారిలో డబుల్ రోడ్డు వేయించినట్లు తెలిపారు. చొప్పదండిలో 30 పడకల దవాఖాన మంజూరు చేయించినట్లు వెల్లడించారు. రూ. 120 కోట్లతో పట్టణాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అట్లర్ ఫ్లాప్ అన్నారు. తెలంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడంలో లేదో చెప్పి ఆ పార్టీ నాయకులు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, గంగాధర, జడ్పీటీసీ మార్కొండ లక్ష్మీకృష్ణారెడ్డి, కొడిమ్యాల విండో చైర్మన్లు బాలాగౌడ్, మెన్నేని రాజనర్సింగారావు, సర్పంచులు ఫోరం మండలాధ్యక్షుడు గంగాధర్, కృష్ణారావు, బీఆర్స్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, గంట్ల జితేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# నగరంలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ

- 18న మార్క్‌ఫెడ్ గ్రౌండ్‌లో నిర్వహణ
- ముఖ్యఅతిథిగా హాజరు కానున్న మంత్రి కేటీఆర్
- ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రి గంగుల


రాంనగర్‌లోని మార్కెఫెడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లపై నాయకులతో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

కార్పొరేషన్, అక్టోబర్ 16: కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వద సభను ఈ నెల 18న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. ఈ సభకు సంబంధించి నగరంలోని రాంనగర్‌లో మార్క్‌ఫెడ్ స్థలాన్ని ఎంపిక చేశారు. వాహనాలకు సంబంధించి పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి వాటికి వద్ద తగు చర్యలు తీసుకొంటున్నారు. ప్రజలకు నీటి సదుపాయాలు, ఇతర ఏర్పాట్ల విషయంలోనూ అన్ని చర్యలు చేపడుతున్నారు. సభ అనంతరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారాన్ని ఉధృతం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటుంది.

**అన్ని ఏర్పాట్లు చేయాలి**

ప్రజా ఆశీర్వద సభకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాలశాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం సభాస్థలిని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తారని, వారికి ఇబ్బంది కలుగకుండా షామీయానాలు, కుర్చీలు, మంచినీటి సదుపాయాలు కల్పించాలన్నారు. పార్కింగ్, వేదిక ఏర్పాటు, రాకపోకల విషయంలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఇక్కడ మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు చల్ల హరిశంకర్, నాయకులు పాల్గొన్నారు.

# గంగుల కమలాకర్‌ను మరోసారి గెలిపించాలి


ప్రచారంలో భాగంగా వావిలాలపల్లిలో ఇస్త్రీ చేస్తున్న మంత్రి గంగుల సతీమణి రజిత

- నగరంలో మంత్రి గంగుల కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం

కార్పొరేషన్, అక్టోబర్ 16: మంత్రి గంగుల కమలాకర్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ కరీంనగర్‌లోని 41, 42, 50 డివిజన్లల్లో సోమవారం రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. మంచిర్యాల చౌరస్తాలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 41, 42 డివిజన్లలోని ప్రగతినగర్, ఇందిరానగర్, వావిలాలపల్లి ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం సాగించారు. సాయంత్రం 50వ డివిజన్‌లో ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలు సహకరించి మరోసారి కమలాకర్‌ను గెలిపిస్తే మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రి సతీమణి గంగుల రజిత, కుటుంబ సభ్యులు గంగుల గీతావెంకన్న, శారదా సుధాకర్, సునీతాప్రభాకర్, జాహ్నవి, శ్రియ, సాహితీకుమారి, కార్పొరేటర్లు బండారి వేణు, మేచినేని వనజా అశోక్‌రావు, భూమాగౌడ్ పాల్గొన్నారు.